TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 35

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | సోమవారం 13 మే 2024 | పేజీలు 4













# పోటెత్తిన ఓటర్లు

**ఉదయం నుంచే బారులు తీరిన ప్రజలు**

**తరలివచ్చిన యువత**

**ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు, ప్రముఖులు**

**మధ్యాహ్నం 3 గంటల వరకు 58.24 శాతం నమోదు**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. భానుడు భగభగ మండుతుండడంతో ఉదయం నుంచే క్యూలో నిల్చున్నారు. మాక్ పోలింగ్ పూర్తయిన వెంటనే అధికారులు రెగ్యులర్ పోలింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువత భారీగా తరలివచ్చింది. అలాగే.. ప్రముఖులు తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ పమేలా సత్పతి దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఉదయమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అలాగే.. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ నగరంలోని శ్రేయ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఓటేశారు. కాగా.. మధ్యాహ్నం 3 గంటల వరకు 58.24 శాతం పోలింగ్ నమోదైంది.

- తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్ - లోపలి పేజీల్లో..




# పోటెత్తిన ఓటర్లు

**ఉదయం నుంచే బారులు తీరిన ప్రజలు**

**తరలివచ్చిన యువత**

**ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు, ప్రముఖులు**

**మధ్యాహ్నం 3 గంటల వరకు 58.24 శాతం నమోదు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. భానుడు భగభగమండుతుండడంతో ఉదయం నుంచే క్యూలో నిల్చున్నారు. మాక్ పోలింగ్ పూర్తయిన వెంటనే అధికారులు రెగ్యులర్ పోలింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువత భారీగా తరలివచ్చింది. అలాగే.. ప్రముఖులు తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ పమేలా సత్పతి దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఉదయమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకే కరీంనగర్ లోని మహాశక్తి ఆలయానికి సతీసమేతంగా విచ్చేసిన బండి సంజయ్ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి నేరుగా ఇంటికి వచ్చిన హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం బండి సంజయ్ తన తల్లి వేలు పట్టుకుని కుటుంబ సమేతంగా జ్యోతినగర్‌లోని 174వ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'దేశ భద్రతకు, అభివృద్ధికి, ధర్మ రక్షణ కోసం జరిగే ఎన్నికలివి. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, తప్పుడు ప్రచారాలు నమ్మకుండా ప్రతి ఒక్కరూ ఓటేయడంతోపాటు మీ చుట్టు పక్కల ఉన్న వారందరితో ఓటేయించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతున్నా. వార్ వన్ సైడే ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అధికారం, డబ్బు, మనీని ఉపయోగించి ప్రలోభాలకు గురి చేస్తున్నారు. బీజేపీ కార్యకర్తలంతా వాటిని అడ్డుకోవాలి. ప్రజాస్వామ్యయుతంగా, ప్రశాతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చేయండి. నూటికి నూరుశాతం పోలింగ్ జరిగేలా క్రుషి చేసిన వారందరినీ స్వయంగా సన్మానిస్తా." అని తెలిపారు. అలాగే.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన ఫ్యామిలీతో కలిసి హుస్నాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు వేయడానికి హుస్నాబాద్ బస్టాప్ నుండి కరీంనగర్ వెళ్ళే బస్సులో ప్రయాణించి జూనియర్ కాలేజి స్టాప్ వరకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. స్వయంగా టికెట్ తీసుకొని బస్సులో ప్రయాణించారు. ఎన్నికల కమిషన్ చెప్పినట్టుగా భారత పౌరునిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి తన ఓటు హక్కు వినియోగించుకున్నానని చెప్పారు. బాధ్యత గల పౌరులుగా ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే మతతత్వానికో, ప్రాంతీయ తత్వానికో ఇతరత్రా ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యం నిలవాలంటే అఖండ భారతదేశం లోపల ఓటు అనే ఆయుధం ద్వారా అనేక అంశాలు మారుతుంటాయని పేర్కొన్నారు. అలాగే.. కరీంనగర్ ముకరంపురలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఆయన సతీమణి డాక్టర్ మాధవి, కుమారులు ప్రతీక్, ప్రణయ్, కోడలు హర్షిణితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. కరీంనగర్ నగరంలోని శ్రేయ ఒకేషినల్ జూనియర్ కాలేజీలో ఆయన ఓటేశారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులు కూడా అదే బూత్‌లో ఓటేశారు. ఓటు వేయడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని.. నిజాయతీగా ప్రజాసేవ చేసే వారికి ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు, కరీంనగర్ అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు. కాగా.. మధ్యాహ్నం 3 గంటల వరకు 58.24శాతం పోలింగ్ నమోదైంది.

## వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు

మానకొండూరు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఉదయం నుండి ఓటర్లు క్యూలైన్లో నిలబడి తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్‌లు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్త కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పచ్చునూరు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కుటుంబ సమేతంగా హాజరై ఓటు వేశారు. అలుగునూర్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మాన కొండూరులో కుటుంబ సమేతంగా ఓటును వేశారు. ఇదిలా ఉండగా బెజ్జంకి మండలం లోని గుండారం గ్రామం 315 పోలింగ్ స్టేషన్లో ఉదయం ఈవీఎం మొరాయించడంతో అరగంటకు పైగా పోలింగ్ ఆగిపోయింది. పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో లక్ష్మప్ప పరిశీలించారు. సమస్మాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించిన గుండారంలో మోడల్ పోలింగ్ స్టేషన్ అలాగే రేగులపల్లిలో మోడల్ పోలింగ్ స్టేషన్లు ఓటర్లను ఆకట్టుకున్నాయి.




TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com


# పోలింగ్ చిత్రాలు



























# మొరాయించిన ఈవీఎంలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 192 బూతులో ఈవీఎం మొరాయించింది. ఈవీఎం ను తిరిగి ప్రారంభించడానికి సుమారు 50 నిమిషాల సమయం పట్టింది. దీంతో క్యూ లైన్ లో ఉన్న కొంతమంది ఓటర్లు ఓటు వేయకుండా వెనక్కి వచ్చారు. ఈ బూతులో 992 మంది ఓటర్లు ఉన్నారు. 190 పోలింగ్ బూత్ లో 180 మంది ఓట్లు వేసిన తర్వాత ఈ వి ఎం యంత్రం పనిచేయకపోవడంతో ఓటర్లు గంట పాటు ఓటు కోసం వరండాలో కూర్చుని నిరిక్షించరు. మండలంలోని ఖాసింపెట్ గ్రామంలోని 208 పోలింగ్ బూత్ లో ఈవిఎం యంత్రం మొరాయించింది. శంకరపట్నం మండలంలోని మొలంగూరు గ్రామంలో పోలింగ్ స్టేషన్ 116లో సాంకేతిక లోపం కారణంగా ఈవీఎం దాదాపు గంట నిమిషాల నుండి పనిచేయటం లేదు. అప్రమత్తమైన అధికారులు వెంటనే మరొక ఈవీఎం ను ఏర్పాటు చేస్తున్నారు. ఈవీఎం మొరాయించడంతో జనాలు బారులు తీరి నిలుచునే పరిస్థితి లేక వరండాలో కూర్చొని ఉండిపోయారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని సుభాష్ నగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల, కరీంనగర్ వన్ టౌన్ పరిధిలో గల కోతిరాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కరీంనగర్ టూ టౌన్ పరిధిలో సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యక్షంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందిని ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద సమస్యలు ఉన్నట్లయితే దృష్టికి తీసుకురావాలన్నారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే అందుబాటులో వుండే సమీప అధికారులకు తెలియచేయాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద అవాంఛానీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు.













పోలింగ్ చిత్రాలు





